ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

ఉమ్మడి కరీంనగర్ జిల్లా

శనివారం 13 జూన్ 2026 పేజీలు : 9



## ఆపన్నహస్తం అందించిన బిలియనీర్ డా. షంషీర్ వయలిల్ కు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు



9



2

## కాంగ్రెస్ పాలనలో తెలంగాణ కుంటుపడ్డ అభివృద్ధి

## షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇల్లు



4

## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి



8

టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు

చీటి శ్రీనివాసరావు

## మోడీ పుష్కర పాలన ఎట్లుంది

మోదీ 12 ఏళ్ల పాలనా విజయాలపై ఆటో డ్రైవర్ కు పుస్తకాలను అందించిన కేంద్ర మంత్రి

మోదీ పాలనలో ప్రజలకు ఇష్టమైన కార్యక్రమాలేమిటని ఆరా తీసిన బండి సంజయ్

కాంగ్రెస్ పాలనపైనా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి



3

## ఆటో ఎక్కిన బండి

# పాఠశాల పునఃప్రారంభానికి ముందే అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండాలి



## అదనపు కలెక్టర్ డా. అశ్వని తానాజీ వాకడే



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) జూన్ 12.

కరీంనగర్ జిల్లా అదనపు పాలనాధికారి డాక్టర్ అశ్వని తానాజీ వాకడే ఐఏఎస్ గారు పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమంలో భాగంగా ఎలగందల్, కొత్తపల్లి మండలంలోని విద్యాసంస్థలను సందర్శించి మౌలిక వసతుల పరిస్థితిని పరి శీలించారు. ఈ సందర్భంగా ఎలగందల్ మోడల్ స్కూల్, జడ్పీహెచ్ఎస్ హైస్కూల్, కేజీబీవీ మరియు సాంఘిక సంక్షేమ హాస్టళ్లను సందర్శించిన ఆమె, అక్కడ విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భవనాల మరమ్మతులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ మరియు ఇతర సౌకర్యాలపై సమీక్ష నిర్వహించారు.పరిశీలనలో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి, పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి అన్ని వసతులతో సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విద్యాసంస్థలను సన్నద్ధం చేయడం అధికారుల బాధ్యత అని పేర్కొన్న అదనపు కలెక్టర్, ప్రతి పనిని నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ పర్యవేక్షణ కార్యక్రమంలో టీజీడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్ గారు, ప్లానింగ్ సమన్వయాధికారి మిలుకూరి శ్రీనివాస్ గారు, కొత్తపల్లి మండల విద్యాధికారి తుమ్మా ఆనందం గారు

# కరీంనగర్‌లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై

# అవగాహన ర్యాలీ

### బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సహకరించాలి




కరీంనగర్ (విజన్ ఆంధ్ర) జూన్ 12.

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజున మహిళా , శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, పోలీసు శాఖ, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సమన్వయంతో కరీంనగర్‌లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.జిల్లా పరిషత్ కార్యాలయం నుండి గీత భవన్ చౌరస్తా వరకు కొనసాగిన ఈ ర్యాలీని జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ,జిల్లా కార్మిక శాఖ అధికారి ప్రసాద్ లు ప్రారంభించారు. ర్యాలీ సందర్భంగా వివిధ దుకాణాలు, వాణిజ్య సంస్థలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి బాల కార్మికులు పనిచేస్తున్నారా అనే అంశాన్ని పరిశీలించారు.బాల కార్మికులు లేని దుకాణాల యజమానులకు అవగాహన కల్పించి, "బాల కార్మికుల రహిత దుకాణం" స్టిక్కర్లను అంటించడం జరిగింది. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఎక్కడైనా బాల కార్మికులు కనిపించినట్లయితే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి సభ్యులు రేండ్ల కళింగ శేఖర్, జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధి చంద్రప్రకాశ్ రెడ్డి, సీడీపీఓలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 జిల్లా కోఆర్డినేటర్ సంపత్, బాలల పరిరక్షణ సిబ్బంది శాంత, తిరుపతి, సాదినేని రమేష్, కార్మిక శాఖ అధికారులు, పోలీసు టాస్క్ ఫోర్స్ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు

## ముస్తాబాద్ ప్రభుత్వ పాఠశాలలో బీజేపీ ఆధ్వర్యంలో 'టిఫిన్ బైఠక్' కార్యక్రమం

ముస్తాబాద్,జూన్12(విజన్ఆంధ్ర)

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో చేపట్టిన "మనబడి - మన బాధ్యత" (స్వచ్ఛ పాఠశాల) కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 'టిఫిన్ బైఠక్' కార్యక్రమాన్ని బీజేపీ ముస్తాబాద్ మండల అధ్యక్షుడు సౌల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కార్యకర్తలతో కలిసి టిఫిన్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దూరదృష్టి నాయకత్వంలో దేశంలో విద్య, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల అభివృద్ధికి విశేష ప్రాధాన్యత లభిస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు కల్పించేందుకు భారతీయ జనతా పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ కుమార్ విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. గత ఏడాది కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సుమారు 20 వేల సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అలాగే పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజులను తన వ్యక్తిగత వేతనం ద్వారా చెల్లించడం విద్యార్థుల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతకు నిదర్శనమని తెలిపారు.ఈ విద్యా సంవత్సరంలో కూడా ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలను అందించడంలో బండి సంజయ్ ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు.అలాగే "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమం ద్వారా పాఠశాలల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదువుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు, ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, ఆవునూరు గ్రామ సర్పంచ్ నక్కదాసరి రవి, పోతుగల్ గ్రామ ఉపసర్పంచ్ కోలా కృష్ణ గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు మల్లీశ్వరి, గోపి, సీనియర్ నాయకులు చిగురు వెంకన్న, శ్రీనివాసరావు, వరి వెంకటేష్, పొన్నం అనిల్, వేణు, బాద నరేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

వేములవాడ అర్బన్ జూన్ 12 ( విజన్ ఆంధ్ర )



ఈరోజు సంకెపల్లి గ్రామంలో సర్పంచ్ రెడ్డవేణి పరశురామ్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధ కార్యక్రమంలో భాగంగా ప్రతి కిరణం షాపు యాజమాన్యానికి ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిలిపివేయాలని సూచిస్తూ అధికారిక నోటీసు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్ కుమార్ ఉప సర్పంచ్ పండుగ శంకరయ్య వార్డు సభ్యులు నాంపల్లి నాగరాజు, మారవేణి కృష్ణవేణి, జెట్టి రాధా, ఎండి అజీజ్, చింతపల్లి మోహన్ రావు, రెడ్డవేణి రాజు,నాగుల మమత, జింక రామలక్ష్మి పాల్గొనడం జరిగింది.ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మరియు పరిశుభ్రమైన గ్రామ నిర్మాణం లక్ష్యంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టబడుతున్నాయి. వ్యాపారులు, ప్రజలు అందరూ సింగిల్-యూజ్ ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణ హిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించి గ్రామాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు సహకరించాలని కోరుతున్నాము

## మోదీ పుష్కర పాలన ఎట్లుంది?

# ఆటో ఎక్కిన "బండి"

**మోదీ 12 ఏళ్ల పాలనా విజయాలపై ఆటో డ్రైవర్ కు పుస్తకాలను అందించిన కేంద్ర మంత్రి**

**మోదీ పాలనలో ప్రజలకు ఇష్టమైన కార్యక్రమాలేమిటని ఆరా తీసిన బండి సంజయ్**

**కాంగ్రెస్ పాలనపైనా అభిప్రాయాలు**

**అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి**



కరీంనగర్ (విజన్ ఆంధ్ర బ్యూరో) జూన్ 12.

.నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలనా విజయాలపై వివరిస్తూ వివిధ వర్గాలను కలుస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు ఆటో డ్రైవర్ ను కలిశారు. ఆటోలో ఎక్కి కాసేపు ప్రయాణించారు. "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం హుస్నాబాద్ నియోజకవర్గం రేకొండ గ్రామానికి విచ్చేసిన బండి సంజయ్ తిరుగు ప్రయాణంలో రేకొండ ఆటో స్టాండ్ వద్ద ఆగారు. కరీంనగర్ వైపు వెళుతున్న ఆటోలో ఎక్కారు. దిలీప్ అనే ఆటో డ్రైవర్ ను పలకరిస్తూ... మోదీ 12 ఏళ్ల పాలన ఎట్లుందంటూ ఆరా తీశారు. "మోదీ గారు అనేక పథకాలను అమలు చేశారు. ఉచిత బియ్యం మోదీ ఇస్తున్నారు. ఉజ్వల గ్యాస్ ఇస్తున్నారు. గ్రామాలకు రోడ్లన్నీ మోదీ ప్రభుత్వం వేసినవే. జాతీయ రహదారుల పైసలన్నీ కేంద్రానివే. కరీంనగర్ జగిత్యాలకు నిధులు మంజూరు చేశారు. 12 లక్షల ఉద్యోగాలిచ్చారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు పెద్ద ఎత్తున పైసలిస్తున్నారు. ఆ నిధులతోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి చెందుతున్నాయి"అని వివరించారు. "దేశంలో 4 వేల రోజులకుపైగా పాలన కొనసాగిస్తున్న ఏకైక ప్రధాని మోదీ. ఆయన నిరంతరం పేదల కోసమే పనిచేస్తున్నారు. పేదల పాలిట దేవుడు నరేంద్రమోదీ. ఆటో డ్రైవర్ గా నువ్వు రోజు కనీసం వంద మందినైనా కలుస్తుంటావ్. రాజకీయాలకు అతీతంగా మోదీ ఈ దేశానికి చేస్తున్న మంచి పనులను చెప్పాలి. మోదీగారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ దేశానికి మరింత సేవ చేయాలని కోరుకుందాం"అని చెప్పారు

# ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలి

**జాప్యం తావు లేకుండా చూడాలి..**

**మూడు నెలల్లో ప్రక్రియ పూర్తి కావాలి..**

**సమస్యల పరిష్కారానికి హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి..**

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

**జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం..**



కరీంనగర్, జూన్ 12 :

జిల్లాలో ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్-2010 అమలు, ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు, అనుమతుల జారీ ప్రక్రియపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత సులభతరం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించారు. ఆసుపత్రుల యాజమాన్యాలు ఇబ్బందులు ఎదుర్కోకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులను సంబంధిత అధికారులు సంయుక్తంగా సమన్వయంతో తనిఖీలు చేయాలని సూచించారు. అవసరమైన మౌలిక సదుపాయాలు, భద్రతా ప్రమాణాలు, అగ్నిమాపక శాఖ, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖల అనుమతులను పరిశీలించిన అనంతరం మాత్రమే నిరభ్యంతర ధ్రువీకరణ పత్రాలు (ఎన్ఓసీలు) జారీ చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ దరఖాస్తుల పరిశీలనలో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మూడు నెలల లోపల రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ఎదుర్కొనే సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్‌ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్ప్‌లైన్ ద్వారా ఇతరత్రా ఇబ్బందులు..రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన సందేహాలు, సాంకేతిక సమస్యలు, అనుమతుల అంశాలపై మార్గదర్శకత్వం అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేందుకు ప్రైవేట్ వైద్య సంస్థలు ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ యాక్ట్-2010 ప్రకారం అన్ని వైద్య సంస్థలు రిజిస్ట్రేషన్ పొందడం ద్వారా వైద్య సేవల నాణ్యత, పారదర్శకత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల రిజిస్ట్రేషన్లు ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తయ్యేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతుందని కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. శ్రీరామ్, జిల్లా ఫైర్ ఆఫీసర్ ముప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పోలీసు శాఖ ప్రతినిధులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షురాలు ఆకుల శైలజ, ప్రధాన కార్యదర్శి మహేష్ కోశాధికారి నీలిమా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు



## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12 ఏళ్ల సేవ స్ఫూర్తితో..

## మనబడి - మన బాధ్యత.

వేములవాడ అర్బన్ జూన్ 12 ( విజన్ ఆంధ్ర )

ప్రధానమంత్రి 12 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా అత్యధిక కాలం దేశ ప్రధానిగా చేసిన వ్యక్తిగా నరేంద్ర మోడీ పాలన పూర్తయిన సందర్భంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు వేములవాడ అర్బన్ మండలంలోని సంకేపల్లి గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో బుర్ర శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ పాఠశాల పేరు మీద పాఠశాలలో శుభ్రం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గోపాటి సురేందర్రావు గొట్టే రామచంద్రం జిల్లా కౌన్సిల్ నెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు నాయకులు జింక అనిల్, చంద్రగిరి ప్రశాంత్,గుండెకార్ల లక్ష్మణ్, సురువు వెంకట్ రాజు, చింతపల్లి మోహన్ రావు, చల్ల నరసయ్య,అంజన్న యాదవ్ రెడ్డవేని రాజు,పోచంపల్లి భాను,మంజెడి రాంబాబు, పల్లె బోయిన శేఖర్, సంజీవరెడ్డి, చింతకుంట నరసయ్య,చిట్ల అంజయ్య,మరిపెద్ది వికాస్, కంసాని రాము, చెర్ల దేవరాజు,రెడ్డవేని శ్రీనివాస్,పెరుగు ప్రవీణ్,తుమ్మల సైర్నాథ్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



కొండాపూర్ గ్రామంలో వైభవంగా

# చిరుతల రామాయణ నాటక ప్రదర్శన




విజన్ ఆంధ్ర : చిగురుమామిడి

చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామంలో గత రెండు రోజులుగా చిరుతల రామాయణ నాటక ప్రదర్శన అంగరంగ వైభవంగా జరిగింది బోధకులుగా శనిగరం మల్లేశం వ్యవహరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండాపూర్ గ్రామ సర్పంచ్ మార్క రాజ్ కుమార్ గౌడ్, కళాకారుల సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్ లు హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు కొండాపూర్ గ్రామ కళాకారులు గ్రామస్తుల సహకారంతో కార్యక్రమాన్ని నిర్వహించి ఆయా పాత్రల వేషధారణతో కళ్ళకు కట్టినట్టు రామాయణ గాథను ప్రదర్శించారు గ్రామ ఉప సర్పంచ్ బింగి రాజేంద్రప్రసాద్ వార్డ్ సభ్యులు , ఈ ప్రదర్శనలో బింగి లక్ష్మీనారాయణ, చీకుట్ల రాజు,గూళ్ళ సంపత్,గుళ్ళ కనకయ్య, గూడెపు రామస్వామి, దరిపెల్లి మల్లేష్,దరిపెల్లి విష్ణు, పెద్దపెల్లి జనార్ధన్, వేమునూరు సంపత్, గూడెపు చంద్రయ్య,గూడెపు ఆంజనేయులు,పైడిపల్లి గంగయ్య,బండి ఆంజనేయులు,కట్ట



ఎల్లయ్య,గంటల అశోక్, గూడెపు రాజు,కొత్త తిరుపతి,వంగర సత్తయ్యలు వివిధ పాత్రలతో వేషధారణ చేసి పద్యాలు పాటలతో అందరినీ మైమరిపించేలా నాటక ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమంలో సుందరగిరి, చిగురుమామిడి, నవాబుపేట, గొట్లమిట్ట, హుస్నాబాద్,గాగిరెడ్డిపల్లి, పొట్లపల్లి తదితర గ్రామాల కళాకారులు పాల్గొన్నారు

# షార్ట్ సర్క్యూట్ తో దగ్ధమైన ఇల్లు..

### దాదాపు 8 నుండి 10 లక్షల ఆస్తి నష్టం..

జగిత్యాల ఆర్ సి జూన్ 12 (విజన్ ఆంధ్ర ) జగిత్యాల పట్టణంలోని స్థానిక మోచి బజార్ 40 వ వార్డులో గల రాచర్ల గంగాధర్ కు చెందిన పెంకుటి ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కు గురైఅగ్నికి ఆహుతి అయింది.

ఈ ప్రమాదంలో ఐదు లక్షల వరకు కుట్టు మిషన్లు, మరియు ఇతర సామాగ్రి కాలి బూడిదవ్వగా దాదాపు8 నుండి 10 లక్షల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు వాపోయాడు..

ఈ ప్రమాదం సంభవించిన సమయంలో ఉదయం కావడం వలన ఇంట్లో ఎవరూ లేకపోవడం వలన ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు అందువలన పెద్ద ప్రమాదం తప్పింది.. లేకపోతే ఇంకా పెద్ద మొత్తంలో ఆస్తి నష్టం తోపాటు ప్రాణం నష్టం జరిగేది అని బాధితుడు వాపోతున్నాడు..ప్రభుత్వం తక్షణమే స్పందించి తమను



ఆదుకోవాలని విన్నవించుకున్నాడు.ఇదిలా ఉండగా అగ్ని ప్రమాదం జరిగిన వీధిలోకి కనీసం ఫైర్ ఇంజన్ కూడా పోయే విధంగా రోడ్డు వెడల్పు లేకపోవడం ఇక్కడ గమనించాల్సిన అంశం..

### ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి..

### అడువాల జ్యోతి..

ఇదిలా ఉండగా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి వారిది నిరుపేద కుటుంబం కావున తక్షణమే ఆర్థిక సహాయం అందించాలి.. అని మాజీ మున్సిపల్ చైర్ పర్ ,స్థానిక కౌన్సిలర్ అడవాల జ్యోతి అన్నారు.. బాధితులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయం అందించేందుకు తమ వంతుగా కృషి చేస్తామని ఆమె బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు



## విద్యుత్ ఘాతానికి పాడి గేదెలు బలి

పెద్దపల్లి బ్యూరో చీఫ్, జూన్ 12 (విజన్ ఆంధ్ర):



కంటికి రెప్పలా చూసుకుంటూ, తమ కుటుంబాలకు జీవనాధారంగా నిలిచిన పాడి పశువులు ఒక్కసారిగా ప్రాణాలు కోల్పోవడంతో ఆ రైతుల ఇళ్లల్లో తీవ్ర విషాదం నిండింది. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ఆరవ డివిజన్ జనగామ గ్రామం గోదావరి నది ఒడ్డున ఉన్న పొలాల్లో గురువారం వీచిన ఈదురు గాలుల బీభత్సానికి విద్యుత్ పరివర్తకం (ట్రాన్స్‌ఫార్మర్) ఎల్టీ లైన్‌కు సంబంధించిన ఇన్సులేటర్ పూర్తిగా దెబ్బతినిపోయింది. దీంతో ఒక్కసారిగా విద్యుత్ తీగలు తెగి పొలాల్లో పడిపోగా, ఆ సమయంలో అక్కడ మేత మేస్తున్న సుందిళ్ల గ్రామానికి చెందిన రైతు సుంకరి బాలకృష్ణకు చెందిన రెండు సూడి గేదెలు (విలువ ఒక లక్షా అరవై వేల రూపాయలు), అలాగే అదే గ్రామానికి చెందిన మరో రైతు సుంకరి రమేష్‌కు చెందిన ఒక సూడి గేదె (విలువ ఒక లక్షా యాభై వేల రూపాయలు) ఆ ప్రాణాంతక విద్యుత్ తీగలను తాకాయి. రెప్పపాటు కాలంలో తీవ్ర విద్యుత్ షాక్‌కు గురైన ఆ మూడు పాడి గేదెలు అక్కడికక్కడే విగతజీవులుగా పడిపోవడం చూసి స్థానిక రైతులు తల్లడిల్లిపోయారు. తమ సర్వస్వాన్ని కోల్పోయిన బాధతో రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తుండగా, సమాచారం అందుకున్న ఆరవ డివిజన్ కార్పొరేటర్ శ్యామని వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విద్యుత్ శాఖ సిబ్బందికి సమాచారం అందించి ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. అనంతరం పశువైద్యులు వచ్చి మృతి చెందిన గేదెలకు శవపరీక్ష (పంచనామా) నిర్వహించగా, కన్నీటి వీడ్కోలు మధ్య రైతుల సమక్షంలోనే వాటిని పూడ్చిపెట్టారు. ఈ గుండెలవిసే ఘటనపై కార్పొరేటర్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ.. ఆ నిరుపేద రైతుల పొట్ట కొట్టవద్దని, మరణించిన పాడి గేదెల అసలు అంచనా విలువ మూడు లక్షల పది వేల రూపాయలను నష్టపరిహారంగా అందించి ఆ కుటుంబాలను తక్షణమే ఆదుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను డిమాండ్ చేశారు.

## ప్రజల సహకారంతో ఆదర్శ నియోజకవర్గం లక్ష్యంగా కృషి

### శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

పెద్దపల్లి బ్యూరో (విజన్ ఆంధ్ర):



రామగుండం నియోజక వర్గ అభివృద్ధి యాత్రలో మరో ముఖ్య ఘట్టం వీర్ల పల్లిలో చోటు చేసుకుంది. శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ శుక్రవారం 21వ డివిజన్ పరిధిలో విస్తృత పర్యటన నిర్వహించి ప్రజలతో నేరుగా మమేకమయ్యారు. కాలనీల్లో పాదయాత్ర చేస్తూ ప్రజల సమస్యలు, అవసరాలు, అభివృద్ధి పనులపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా ప్రతి వార్డులో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తమ ధ్యేయమని ఆయన స్పష్టం చేశారు. రామగుండం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణ ప్రగతి ప్రణాళిక ద్వారా వార్డుల వారీగా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందిస్తున్నామని చెప్పారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి వ్యవస్థలు, పార్కులు, విద్యుత్ సౌకర్యాలు వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని వివరించారు. ప్రజల సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాతపల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు



## రాజన్న ఆలయ అభివృద్ధికి రూ.1.21 లక్షల విరాళం

వేములవాడ, జూన్ 12 (విజన్ ఆంధ్ర )

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి ఆలయ రిటైర్డ్ ఏఈఓ బ్రహ్మన్న గారి శ్రీనివాస్, అరుణ దంపతులు రూ.1,21,111 విరాళాన్ని అందజేశారు.ఆలయ అభివృద్ధి పనులు, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, దేవస్థాన సేవా కార్యక్రమాల విస్తరణకు తమ వంతు సహకారంగా ఈ విరాళాన్ని సమర్పించినట్లు దంపతులు తెలిపారు.విరాళం చెక్కును దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. భక్తులు, దాతల సహకారంతో రాజన్న ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం భక్తులు అందిస్తున్న విరాళాలు, సహకారం దేవస్థాన ప్రగతికి కీలకంగా మారుతున్నాయని అధికారులు తెలిపారు.

## శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, జూన్ 12 )విజన్ ఆంధ్ర )

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సచిన్ సావంత్, ముదిరాజ్ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న అతిథులకు అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ మండపంలో వేదాశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలను సమర్పించారు.ఈ సందర్భంగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్. రమాదేవి, డిప్యూటీ ఈవో భాస్కర్ శర్మ స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి సత్కరించారు.కార్యక్రమంలో ఏఈవో జి. అశోక్ కుమార్, ప్రోటోకాల్ మరియు ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, ఆలయ ఉద్యోగులు, వేద పండితులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ దర్శన కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది.



## ఇటిక్యాలలో ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రత్యేక చర్యలు




రాయికల్, జూన్ 12 (విజన్ ఆంధ్ర):

ఇటిక్యాల గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని కిరాణా దుకాణాలు, చికెన్ షాపుల యజమానులు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులను వినియోగించరాదని సూచించారు.ప్లాస్టిక్ వినియోగం నిలిపివేయడానికి వ్యాపారులకు 15 రోజుల గడువు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గడువు అనంతరం గ్రామంలో ఎవరైనా ప్లాస్టిక్ విక్రయించినా లేదా వినియోగించినా రూ.5,000 జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నేర శ్రీనివాస్, గ్రామ సేవా సమితి అధ్యక్షులు అనుపురం చిన్న లింబాద్రి తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా ఉండాలి

### ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావత్




వేములవాడ, జూన్ 12 (విజన్ ఆంధ్ర ):

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో సైనికుల్లా పనిచేయాలని ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావత్ పిలుపునిచ్చారు.వేములవాడ పట్టణంలోని మహాలింగేశ్వర గార్డెన్స్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బీఎల్ఏ-2 శిక్షణ, అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్, పీసీసీ పరిశీలకుడు గోపిశెట్టి రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.సచిన్ సావత్ మాట్లాడుతూ ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని, ఓటర్ల జాబితాల నిర్వహణ పారదర్శకంగా జరగాల్సిన అవసరం ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండేలా బీఎల్ఏలు, పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను బలహీనపరిచే విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాల విషయంలో అవకతవకలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కును కాపాడడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ల జాబితాలో అర్హుల పేర్లు తొలగిపోకుండా, కొత్త ఓటర్ల నమోదు సక్రమంగా జరిగేలా ప్రతి బూత్ స్థాయిలో నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్ మధు, మార్కెట్ కమిటీ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఏలు, కార్యకర్తలు పాల్గొన్నారు

విజన్ ఆంధ్ర
VISION ANDHRA TELUGU DAILY





## పట్టణ పరిశుభ్రతపై ముున్సిపల్ చైర్మన్ ఆకస్మిక తనిఖీ

### స్వచ్ఛమైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని స్పష్టం

వేములవాడ, జూన్ 12 (విజన్ ఆంధ్ర బ్యూరో):
వేములవాడ పట్టణంలో పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపర్చేందుకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు శుక్రవారం ఆకస్మికంగా పలు ప్రాంతాలను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ లోకేష్‌తో కలిసి నిర్వహించిన ఈ తనిఖీలో పట్టణ పరిశుభ్రత, డ్రైనేజీ నిర్వహణ, అక్రమ చెత్త డంపింగ్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించారు.పట్టణంలోని ప్రధాన రహదారులు, కాలువల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త, నిర్మాణ వ్యర్థాలు, మురుగు నీటి ప్రవాహ పరిస్థితులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన చైర్మన్, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.కాలువల్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి మురుగు నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని సూచించారు. అలాగే రోడ్ల పక్కన అక్రమంగా చెత్త, నిర్మాణ వ్యర్థాలు వేస్తున్న ప్రాంతాలను గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజల భాగస్వామ్యం కూడా అవసరమని పేర్కొన్న ఆయన, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో మాత్రమే వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పారిశుద్ధ్య సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలిపారు.ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని చైర్మన్ పుల్కం రాజు పేర్కొన్నారు.ఈ తనిఖీలో సానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సుకుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వెంకట్రాయిని చెరువులో విషాదం

### చేపల వేటకు వెళ్లిన యువకుడు మృతి

### 18 గంటల గాలింపు తర్వాత మృతదేహం వెలికితీత



వీర్నపల్లి, జూన్ 12 (విజన్ ఆంధ్ర)
చేపల వేటకు వెళ్లిన ఓ యువకుడు చెరువులో గల్లంతై మృతి చెందిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో విషాదాన్ని నింపింది. దాదాపు 18 గంటల పాటు సాగిన గాలింపు చర్యల అనంతరం యువకుడి మృతదేహాన్ని చెరువులో నుంచి వెలికితీశారు.
మండలంలోని వెంకట్రాయిని చెరువులో బాబాయ్ చెర్వు తండాకు చెందిన ప్రశాంత్ తన బావ సంతోష్‌తో కలిసి చేపల వేటకు వెళ్లాడు. చెరువులోకి దిగిన అనంతరం కొంతసేపటికి ప్రశాంత్ కనిపించకపోవడంతో సంతోష్ స్థానికులకు సమాచారం అందించాడు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, గ్రామస్తులు, స్థానిక యువకులు చెరువులో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రింబవళ్లు కొనసాగిన అన్వేషణ తర్వాత శుక్రవారం ప్రశాంత్ మృతదేహాన్ని గుర్తించి బయటకు తీశారు.ఇటీవలే వివాహం చేసుకున్న ప్రశాంత్ మృతి కుటుంబ సభ్యులను తీవ్ర విషాదంలోకి నెట్టింది. తల్లిదండ్రులు, భార్య, బంధువుల రోదనలు స్థానికులను కంటతడి పెట్టించాయి. గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు

## జమ్మికుంట పట్టణం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో హుజురాబాద్ నియోజక వర్గ పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం



జమ్మికుంట, జూన్ 12 ( విజన్ ఆంధ్ర)
కార్యక్రమానికి హాజరైన బి అర్ ఎస్ నాయకులు హరీష్ రావు,  జీవన్ రెడ్డి, కౌశిక్ రెడ్డి,సతీష్ బాబు. హరీష్ రావు మాట్లాడుతూ..హుజురాబాద్ అంటేనే బి అర్ ఎస్ అడ్డా ఒక్క ఉప ఎన్నికలు తప్ప ప్రతి ఎన్నికల్లో బి అర్ ఎస్ విజయం సాధించింది.హుజురాబాద్ అంటే కే సి ఆర్ కు ప్రేమ కాబట్టి రైతు బంధు, దళిత బంధు ఇక్కడి నుండే ప్రారంభించాడు.గత ఎన్నికల్లో కృతజ్ఞత, ఆశకు మధ్య పోటీ జరిగితే రేవంత్ రెడ్డి పెట్టిన ఆశ గెలిచింది,రైతు కాంగ్రెస్ పార్టీ కి ఓటేసే పరిస్థితి లేదు కరోనా సమయం లో కూడా కేసీఆర్ రైతు బంధు ఇస్తే రేవంత్ రెడ్డి ఇరవై వేల కోట్ల రైతు బంధు పైసలు ఎగరగొట్టిండు.రైతు బంధు , రైతు బీమా, ఎరువులు, వడ్ల కొనుగోళ్లు లేక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు,రైతులకు డబ్బులు లేవు కానీ అందాల పోటీలకు, ఫుట్ బాల్ పోటీలకు, కొత్త హెలికాప్టర్ లు డబ్బులు ఉంటాయి.రేవంత్ రెడ్డి హిట్లర్ పాలనను అంతం చేయడానికి ప్రజలు కంకణం కట్టుకున్నారు,బి అర్ ఎస్ ప్రతిపక్ష హోదా కాదు పాలక పక్ష హోదా వస్తది కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు రావని,హుజురాబాద్ లో డంపింగ్ యార్డు విషయాన్ని అసెంబ్లీ లో ప్రస్తావిస్తాం,కాంగ్రెస్ పార్టీ ఐదేళ్లలో మేడిగడ్డ మరమ్మత్తు చేసే పరిస్థితి లేదు మళ్ళీ బి అర్ ఎస్ ప్రభుత్వం వచ్చాక మరమ్మత్తులు చేస్తాం,బి అర్ ఎస్ కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయండి కార్యకర్తలను కాపాడుకుంటాం.రాష్ట్ర ప్రజలు రేవంత్ రెడ్డి మాట్లాడే ధ్వని కాలుష్యాన్ని నివారించే పనిలో ఉన్నారు

## పేద విద్యార్థులకు సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ చేయూత



### నోట్‌బుక్స్ పంపిణీకి ఏర్పాట్లు

వేములవాడ, జూన్ 12 (విజన్ ఆంధ్ర)
ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థుల విద్యాభ్యాసానికి తోడ్పాటునందించే లక్ష్యంతో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ నిర్వాహకుడు పిల్లి బాబురావు తెలిపారు. వేములవాడ పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఈ సహాయం అందించనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ట్రస్ట్ ప్రారంభం నుంచి విద్య, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ పేద ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్య సామగ్రిని అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టి అవసరమైన వారికి సహాయం అందించేందుకు ట్రస్ట్ కట్టుబడి ఉందన్నారు. సమాజంలోని దాతలు సహకరిస్తే మరింత మంది విద్యార్థులకు ఉపయోగపడే కార్యక్రమాలను విస్తరించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు.దాత ఇట్టే పూజ జన్మదినాన్ని పురస్కరించుకుని అందించిన ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. త్వరలోనే పెద్ద ఎత్తున నోట్‌బుక్స్ పంపిణీ చేపట్టనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో ట్రస్ట్ స్థాపకులు ఎద్దండి రాజు, సరళ, మల్కాపురం ప్రశాంత్, వాసాల హరిప్రసాద్, గోటే నవీన్ తదితరులు పాల్గొననున్నారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి దోహదపడే ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తున్నారు

## విద్యుత్ షాక్ తగిలి వ్యక్తి మృతి



మల్లాపూర్, జూన్ 12 (విజన్ ఆంధ్ర):
విద్యుత్ షాక్ తగిలి ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని సిరిపూర్ గ్రామ శివారులో శుక్రవారం జరిగింది. పోలీసుల, స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని రత్నాపూర్ గ్రామానికి చెందిన పట్నం గంగాధర్ (50) కోరుట్ల మండలం ఐలాపూర్ గ్రామానికి చెందిన గోనె మురళి కి చెందిన ఆయిల్ ఫామ్ తోటలో పనిచేస్తున్నాడు. కాగా ఆయిల్ ఫామ్ తోటకు మీరు పెట్టేందుకు పక్కనే ఉన్న ఎస్సారెస్పీ డీ 29 కెనాల్ లో ఉన్న మోటర్ మరమస్తు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. విషయం తెలిసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై అనిల్ కుమార్ ఘటనస్థలికి చేరుకొని వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెట్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి భార్య సాయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై

# కాంగ్రెస్ పాలనలో తెలంగాణ కుంటుపడ్డ అభివృద్ధి



జమ్మికుంట జూన్ 12 ( విజన్ ఆంధ్ర).

జమ్మికుంట పట్టణం వీ= గార్డెన్స్‌లో దీ=ూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం, ఓటర్ నమోదు ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సమావేశం,పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులతో సభా ప్రాంగణం గులాబీమయంగా మారింది.ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి , హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ,సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాకేష్ కుమార్, గెల్లు శ్రీనివాస్ హాజరైనారు.ఈ సందర్భంగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, స్వాభిమానానికి ప్రతీకగా దీ=ూ పార్టీ నిలిచిందన్నారు. రెండున్నరేళ్ల కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని ఆయన విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయని, రైతులు, యువత, మహిళలు, నిరుద్యోగులు తీవ్ర నిరాశలో ఉన్నారని అన్నారు.తెలంగాణను దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దిన నాయకుడు కేసీఆర్ అని, సంక్షేమం--అభివృద్ధి రెండింటినీ సమన్వయం చేసిన పాలనను ప్రజలు మళ్లీ కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో గులాబీ జెండా మరింత బలంగా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.పార్టీ కోసం కష్టకాలంలోనూ అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు దీ=ూ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. కార్యకర్తల కష్టమే పార్టీ బలం అని, వారి త్యాగాలు ఎప్పటికీ వృథా కావని అన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.హుజూరాబాద్ నియోజకవర్గ రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ, సీడ్ వరి, సాధారణ వరి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోతున్నారని, మక్కల కొనుగోళ్లు, యూరియా సరఫరా, సాగునీటి నిర్వహణలో ప్రభుత్వ వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు.దళితబంధు పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసిన ఆయన, దీ=ూ ప్రభుత్వం ప్రారంభించిన సంక్షేమ పథకాలను కొనసాగించకుండా ప్రజలను నిరాశపరచడం బాధాకరమన్నారు.రానున్న రోజుల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని, ప్రతి గ్రామంలో గులాబీ జెండా మరింత బలంగా ఎగిరేలా కృషి చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ప్రజల ఆశీర్వాదంతో దీ=ూ పార్టీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం... తెలంగాణ పునర్నిర్మాణానికి కేసీఆర్ నాయకత్వమే ప్రత్యామ్నాయం అని ప్రజలు నమ్ముతున్నారని పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు

## ఇంటర్ ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం



మల్లాపూర్, జూన్ 12 (విజన్ ఆంధ్ర):

గురువారం రోజున విలువలిన ఇంటర్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాలలో మండల కేంద్రానికి చెందిన మానాల రేవతి ఎంపీసీలో రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించగా తెలంగాణ రాష్ట్ర అప్రైజర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తిప్పర్తి రామ్ కిషన్ శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానాల రేవతి మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో చదువుకుంటూ రాష్ట్రంలో మొదటి స్థానం సాధించడం హర్షదాయకమని అన్నారు. రాబోయే రోజులలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, చారి, రంజిత్, తదితరులు ఉన్నారు.

## గ్రామంలో పందుల బెడద తొలగించాలి

మల్లాపూర్, జూన్ 12 (విజన్ ఆంధ్ర):

మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పందులను వెంటనే తొలగించాలని గ్రామ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ కు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కు 4, 5వ వార్డు చెందిన ప్రజలు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా నాలుగో ఐదో వార్డులో తీవ్రమైన పందులతో వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గత కొన్ని రోజుల క్రితం చిన్న పిల్లలపై దాడి చేసి గాయపరిచినట్లు వారు తెలిపారు. అలాగే రాబోయే వర్షాకాలం దృశ్య సిజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పందులను పట్టుకుని వాటిని తొలగించాలని కోరారు. ఇక్కడ కుంట రాజు గౌడ్ తదితరులు ఉన్నారు





## డిప్యూటీ తహసీల్దార్ ను సన్మానించిన జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్

జగిత్యాల ఆర్ సి జూన్ 12(విజన్ ఆంధ్ర )

జగిత్యాల రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో గిరిదవర్ గా పనిచేస్తున్న చిట్యాల భూమయ్యకు డిప్యూటీ తహసీల్దార్ గా ప్రమోషన్ వచ్చినా సాధార్భగా . డిప్యూటీ తహసీల్దార్ గా ప్రమోషన్ పొందిన చిట్యాల భూమయ్యనుకు జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్, గిరిదవర్ లు, నాయబ్ తహసీల్దార్ , కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు.

విజన్ ఆంధ్ర
VISION ANDHRA TELUGU DAILY
శనివారం 13 జూన్ 2026

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తాం**

**జర్నలిస్టుల సంక్షేమానికి కృషి**

**జిల్లాలో జర్నలిస్టులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తాం**

**త్వరలో యూనియన్ సభ్యులకు ఐడి కార్డులు అందజేస్తాం**

**యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి**

**టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు**

**చీటి శ్రీనివాసరావు**



జగిత్యాల ఆర్ సి జూన్ 12 (విజన్ ఆంధ్ర )జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేసి రాబోయే తరానికి ఆదర్శంగా నిలిచే విధంగా యూనియన్ కార్యక్రమాలు చేపడుతున్నామని టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా సమీపంలో గల టియుడబ్ల్యూజే ఐజేయు అనుబంధ ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జిల్లా అధ్యక్షుడు చీటి శ్రీనివాసరావు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కార్యవర్గ సభ్యుల సహాయ సహకారాలు ఉంటేనే జర్నలిస్టుల సంక్షేమం కోసం వినూత్న కార్యక్రమాలు చేపట్టి సక్సెస్ అవుతాం అన్నారు. జిల్లాలోని యూనియన్ సభ్యులందరికీ ఐడి కార్డులు అందజేసే దిశగా పని చేస్తున్నామని, అందులో 70 శాతం కార్డులు పూర్తయ్యాయని తెలిపారు. మిగతా సభ్యుల వివరాలు త్వరగా పంపిస్తే ఈ నెలాఖరు వరకు ఐడి కార్డులు పంపిణి చేయనున్నట్టు వివరించారు. అక్రిడేషన్ కార్డుల పట్ల అపోహలు వద్దని, అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు అందేలా యూనియన్ పక్షాన కృషి చేస్తామన్నారు. జిల్లాలో అక్రిడేషన్ కార్డుల జారీ పక్రియ ఇంచార్జి డిపిఆర్వో వల్ల జాప్యం జరిగిందన్నారు. జిల్లాలో అన్ని పత్రికలకు జివో ఆదారంగా 450 కి పైగా కార్డులు ఇవ్వడానికి కమిటి ఆమోదం తెలిపిందన్నారు. అర్హులకు కార్డు రాకపోతే కొట్లాడదాం కాని అనర్హులు మాత్రం కార్డు పొందరాదన్నారు. జర్నలిస్టులుగా సమాజం కోసం పని చేసే అర్హులైన వారందరికీ కార్డులను అందజేసేలా చూస్తామన్నారు. వృత్తిలో కొనసాగుతున్న జర్నలిస్టులందరికీ మొదటి విడత కార్డులు జారీ చేస్తారని వివరించారు. జిల్లాలో జర్నలిస్టుల కోసం శిక్షణా తరగతులు పెట్టుకోవాలని రాష్ట్ర కార్యవర్గానికి తెలిపామని, మీడియా అకాడమి తరుపున శిక్షణా తరగతులు నిర్వహిస్తారన్నారు. ఈ శిక్షణా తరగతులకు50 నుండి 60 మంది జర్నలిస్టులే అర్హులు కావున జిల్లాలో 3 చోట్ల శిక్షణా తరగతులు కావాలని అకాడమీ చర్మెన్ ను కోరామని చెప్పారు. త్వరలోనేనియోజకవర్గాల వారీగా ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తాం అన్నారు. త్వరలో జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా అధికారులతో చర్చించామన్నారు. యూనియన్ కార్యవర్గ సభ్యులు కార్యక్రమాల విషయంలో నిర్లక్ష్యం చేయకుండా జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ముందుండాలని పిలుపునిచ్చారు. యూనియన్ పక్షాన జర్నలిస్టులకు క్రీడా పోటీలు నిర్వహిస్తాం అని అన్నారు. యూనియన్ ప్రాతినిధ్యం లేని మండలాలకు ప్రాతినిధ్యం ఇచ్చి ఈసి మెంబర్లను నియమించాలని సూచించారు. త్వరలో జిల్లా కార్యవర్గానికి ఉప కమిటీలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. సీనియారిటీ ఉన్న వారికి ఉప కమిటిల్లో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి నెల జిల్లా కార్యవర్గ సమావేశానికి హాజరు కాని వారిని కార్యవర్గం నుండి తొలగిస్తాం అన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల్లో చదివే జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని కలెక్టర్ ను కోరగా ఆయన సానుకూలంగా స్పందించారని, త్వరలోనే అన్ని మండలాల ఎం ఈ ఓలకు సర్క్యూలర్లు అందుతాయన్నారు. అదేవిధంగా యూనియన్ ను విచ్ఛిన్నం చేసే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తాం అని హెచ్చరించారు. ఫీల్డ్ లో లేని వారిని యూనియన్ నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. కార్యవర్గ సభ్యులందరూ యూనియన్ పటిష్టతకు విభిన్న కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జంకి సంపూర్ణ చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాగుల గోపాల్ చారి, ఉపాధ్యక్షులు గడ్డల హరికృష్ణ, హైదర్ అలీ, అల్లే రాము, లోక రమణా రెడ్డి, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, సహాయ కార్యదర్శులు గుర్రం చంద్ర శేఖర్, కోరేపు రాజ్ కుమార్, చింత నరేష్, కార్యవర్గ సభ్యులు మనోజ్, శంకర్ గౌడ్, రఘుపతి రెడ్డి, హరీష్, నరేష్, సాజీద్, జమీర్ అలీ, గౌస్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## గుడికి, బడి(కళాశాల) కి ఇబ్బంది లేకుండా ప్రహరీ గోడ నిర్మాణం చేయాలి

**కళాశాల ప్రిన్సిపాల్ కు వినతిపత్రం ఇచ్చిన ముదిరాజ్ సంఘ నాయకులు.**

కమాన్ పూర్ జూన్ 12.(విజన్ ఆంధ్ర )

పెద్దమ్మ గుడి కి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రహరీ గోడ నిర్మించాలని ముదిరాజ్ సంఘం నాయకులు కమాన్ పూర్ మండలం గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాశి మల్ల సుధాకర్ కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పాత ఐబి బంగ్లా గల ప్రాంతంలో గతంలో సమ్మక్క సారలమ్మ, ముదిరాజ్ ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయం, తోపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల లను నిర్మించారు. ప్రస్తుతం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 9 లక్షల రూపాయలు ప్రహరీ గోడ నిర్మాణానికి మంజూరయ్యాయి. దీంతో ఆ ప్రహరీ కూడా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముగ్గు వేసేందుకు ప్రభుత్వ అధికారులు సిద్ధమయ్యారు. కాగా ఈ ప్రహరీ గోడ నిర్మిస్తే తమకు బోనాలు తెచ్చే సమయంలో ఇబ్బందికరంగా మారుతుందని ప్రహరీ గోడను లోపలి భాగాన జరిపి కట్టుకోవాలని ముదిరాజులు ప్రిన్సిపాల్ కాశీమల్ల సుధాకర్ కు వినతిపత్రం అందజేశారు. కాగా తాను ఈ వినతి పత్రాన్ని తమ పై అధికారులకు తెలియజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సొసైటీ అధ్యక్షుడు కందుల ఓదెలు, ఉపాధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు, ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్, వార్డు సభ్యుడు పిడుగు ఎల్ఐసి సది,నాయకులు జంగిలి కనకయ్య, పిడుగు స్వామి తదితరులు పాల్గొన్నారు



విజన్ ఆంధ్ర
VISION ANDHRA TELUGU DAILY


# ఆటో లో ప్రయాణించిన బండి సంజయ్

విజన్ ఆంధ్ర :చిగురుమామిడి

నరేంద్రమోదీ 12 ఏళ్ల పాలనా విజయాలపై వివరిస్తూ వివిధ వర్గాలను కలుస్తున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుభాకాంక్షలు చిగురుమామిడి మండలం లో ఆటో డ్రైవర్ ను కలిశారు. ఆటోలో ఎక్కి కాసేపు ప్రయాణించారు. "స్వచ్ఛ పాఠశాల" కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఉదయం హుస్నాబాద్ నియోజకవర్గం రేకొండ గ్రామానికి విచ్చేసిన బండి సంజయ్ తిరుగు ప్రయాణంలో రేకొండ ఆటో స్టాండ్ వద్ద ఆగారు. కరీంనగర్ వైపు వెళుతున్న ఆటోలో ఎక్కారు. దిలీప్ అనే ఆటో డ్రైవర్ ను పలకరిస్తూ మోదీ 12 ఏళ్ల పాలన ఎట్లుందంటూ ఆరా తీశారు. "మోదీ అనేక పథకాలను అమలు చేశారు. ఉచిత బియ్యం మోదీ ఇస్తున్నారు. ఉజ్వల గ్యాస్ ఇస్తున్నారు. గ్రామాలకు రోడ్లన్నీ మోదీ ప్రభుత్వం వేసినవే. జాతీయ రహదారుల పైసలన్నీ కేంద్రానివే. కరీంనగర్ జగిత్యాలకు నిధులు మంజూరు చేశారు. 12 లక్షల ఉద్యోగాలిచ్చారు. గ్రామ పంచాయతీలు,



మున్సిపాలిటీలకు పెద్ద ఎత్తున పైసలిస్తున్నారు. ఆ నిధులతోనే గ్రామాలు, పట్టణాల అభివృద్ధి చెందుతున్నాయి"అని వివరించారు.

"దేశంలో 4 వేల రోజులకుపైగా పాలన కొనసాగిస్తున్న ఏకైక ప్రధాని మోదీ. ఆయన నిరంతరం పేదల కోసమే పనిచేస్తున్నారు. పేదల పాలిట దేవుడు నరేంద్రమోదీ. ఆటో డ్రైవర్ గా నువ్వు రోజు కనీసం వంద మందినైనా కలుస్తుంటావ్. రాజకీయాలకు అతీతంగా మోదీ ఈ దేశానికి చేస్తున్న మంచి పనులను చెప్పాలి. మోదీగారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉంటూ దేశానికి మరింత సేవ చేయాలని కోరుకుందాం"అని చెప్పారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపైనా బండి సంజయ్ ఆరా తీశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల అసంతృప్తితో ఉన్నారంటూ ఆటో డ్రైవర్ బదులిచ్చారు. ఏ వర్గాలు ఎక్కువగా కోపంగా ఉన్నాయని అడిగితే "మా ఆటో ఎక్కే వాళ్లలో మహిళలు, వృద్ధులు కాంగ్రెస్ ప్రభుత్వంపై కోపంగా ఉన్నారు"అని పేర్కొనడం గమనార్హం. మోదీ పాలనను ప్రస్తావించగా 'యువకులు, మహిళలంతా మోదీ పాలన బాగుందంటున్నారు. నేను కూడా మోదీ అభిమానినే"అని బదులివ్వడం విశేషం.

## ఆపన్నహస్తం అందించిన బిలియనీర్ డా. షంషీర్ వయలిల్ కు

# ? ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృతజ్ఞతలు



**దుబాయి రోడ్డు ప్రమాద బాధితులకు భారీ ప్యాకేజీ:**

**సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో**

**చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యే ప్రతిపాదన**

**బుర్జీల్ హోల్డింగ్స్ ప్రతినిధులను కలిసిన చొప్పదండి ఎమ్మెల్యే.. మృతుల కుటుంబాలకు**

**రూ.26 లక్షల చొప్పున సహాయం**

**దుబాయిలో బాధితులను పరామర్శించి, కాన్సులేట్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.**

మల్యాల, జూన్ 12 (విజన్ ఆంధ్ర):

ఇటీవల దుబాయిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు, గాయపడిన వారికి రూ. 2.60 కోట్ల (10 లక్షల దిర్హంలు) భారీ మానవతా సహాయ ప్యాకేజీ ప్రకటించిన యూఏఈ ప్రముఖ వ్యాపారవేత్త, బుర్జీల్ హోల్డింగ్స్ చైర్మన్ డా. షంషీర్ వయలిల్ కు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.?శుక్రవారం దుబాయిలో డా. షంషీర్ వయలిల్ అందుబాటులో లేనందున, ఆయన కంపెనీ ప్రతినిధులైన ఎ. విజయ కుమార్, అహ్మద్ బిన్ సులేమాన్, ఎం. ఉన్ని కృష్ణన్, డా. పంకజ్ కుమార్ భట్ లను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నేతృత్వంలోని బృందం కలిసి ధన్యవాదాలు తెలియజేసింది.

### సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో చెక్కుల పంపిణీకి ఆహ్వానం:

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.. డా. షంషీర్ వయలిల్ తో పాటు 'బుర్జీల్' ప్రతినిధులను హైదరాబాద్ కు ఆహ్వానించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో ప్రమాద బాధితులకు, మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేయాలని ఆయన ప్రతిపాదించారు.?ప్రమాదంలో మరణించిన ఏడుగురు కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష దిర్హంలు (రూ. 26 లక్షలు) చొప్పున ఆర్థిక సహాయం అందనుంది. (మృతుల్లో ముగ్గురు జగిత్యాల జిల్లాకు చెందిన వారు ఉన్నారు. ప్రమాదంలో గాయపడిన తొమ్మిది మందికి ఉచిత వైద్య చికిత్స, పునరావాసం కల్పించడంతో పాటు, బాధితుల పిల్లల చదువుల కోసం కూడా బుర్జీల్ హోల్డింగ్స్ సహాయం చేయనుంది.

### బాధితులకు అండగా ఎమ్మెల్యే పర్యటన:

అంతకుముందు రోజు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దుబాయిలోని భారత రాయబార కార్యాలయాన్ని సందర్శించి, కాన్సులేట్ అధికారులతో సమావేశమయ్యారు. మృతదేహాలను స్వగ్రామాలకు తరలించే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అనంతరం రాషేద్ ఆసుపత్రికి వెళ్లి ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.?ఎమ్మెల్యే వెంట తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్ కొట్టాల సత్యం గౌడ్, దుబాయి లోని తెలంగాణ సామాజిక కార్యకర్తలు జువ్వాడి శ్రీనివాస రావు, శామ్యూల్ దామెర, సలావుద్దీన్, ఎస్వి రెడ్డి, ద్యాగతి మహిపాల్ యాదవ్, సుతారి సత్యనారాయణ, కోరెపు మల్లేష్, ముత్యం శంకర్ లు ఉన్నారు.?ఈ పర్యటన విజయవంతం కావడానికి హైదరాబాద్ నుంచి ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ నంగి దేవేందర్ రెడ్డి, దుబాయి నుంచి సామాజిక కార్యకర్తలు గుండెల్లి నర్సింలు, సుతారి సత్యనారాయణలు సమన్వయకర్తలుగా వ్యవహరించారు.

